www.nagaranijam.com
PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN TV
TELANGANA
నగర నిజం

సంపుటి : 13 | సంచిక : 365 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 24,మంగళవారం,మార్చి 2026 | పేజీలు : 4+ | ₹3
Volume : 13 | Issue : 365 | Rangareddy | Editor : Yela Purushotham | 24,Tuesday,March,2026 | Pages : 4+ | Price : 3/-
Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## ప్రెస్ క్లబ్బా..ప్రయివేటు క్లబ్బా....?

**అక్రమ వసూళ్లు లెక్కలపై అనుమానాలు**

**తాళాలు కొద్దిమందికే.. ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ**

**కలెక్టర్ తక్షణ విచారణ చేయాలి- టిడబ్ల్యూజెఫ్ (హెచ్-2843) డిమాండ్**



ఖమ్మం:(నగర్ నిజం బ్యూరో) మార్చి 23:ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న వ్యవహారాలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి. జర్నలిస్టుల ఉమ్మడి వేదికగా ఉండాల్సిన ప్రెస్ క్లబ్‌ను కొందరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకుని 'ప్రైవేట్ క్లబ్'లా నడుపుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్–2843) జిల్లా కమిటీ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు టి. సంతోష్ చక్రవర్తి, ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణలు లోకల్ బాడీస్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సభ్యత్వాల పేరుతో రూ.1000 నుంచి రూ.3000 వరకు ఎటువంటి నిబంధనలు, రశీదులు లేకుండా అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని నేతలు ఆరోపించారు. ఈ నిధులపై ఎటువంటి లెక్కలు, ఖాతాలు వెల్లడించకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు. ఇప్పటివరకు క్లబ్ నిధులపై ఆడిట్ నిర్వహించలేదని, లెక్కలు అడిగితే బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రెస్ క్లబ్ తాళాలు కూడా కొద్దిమంది వ్యక్తుల వద్దే ఉండటం, ఇతర జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరించడం, వాట్సాప్ గ్రూపుల్లో ఇతర యూనియన్ ప్రతినిధులకు అడ్మిన్ హక్కులు ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని టిడబ్ల్యూజెఎఫ్ నేతలు తెలిపారు. ఇటీవలి కాలంలో జర్నలిస్టులను అడ్డుకోవడం, బెదిరించడం వంటి ఘటనలు చోటుచేసుకోవడం ప్రెస్ స్వేచ్ఛపై నేరుగా దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం జోక్యం చేసుకుని ప్రెస్ క్లబ్‌లో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని, అక్రమ వసూళ్లపై ఆడిట్ నిర్వహించి లెక్కలు బహిర్గతం చేయాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ సమాన హక్కులు కల్పించాలని టిడబ్ల్యూజెఎఫ్ (హెచ్–2843) నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్, నగర అధ్యక్షులు గెంటేల కుమార్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, నాగకృష్ణ, శ్రీధర్, వెలిగొండ వెంకట్, రవి, మొగిలి నాగేశ్వర రావు, ఎం.ఎస్. చిన్ని, మామిడాల వీరబాబు, తానంగి భిక్షం, పాగ యోనా, తిరుపతి కొండలరావు, పి.శ్రీను, సవల బాలరాజు, నీరుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు ప్రభుత్వ వివక్షకు నిరసనగా 25 న చలో హైదరాబాద్

**జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య పిలుపు**



ఖమ్మం:(దగ్గర నిజం బ్యూరో)మార్చి –23ఖమ్మం:––ప్రభుత్వ వివక్షకు నిరసనగా... 25 వ తేదీన జర్నలిస్టుల 'చలో హైదరాబాద్'; పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జర్నలిస్టులకు పిలుపు: మామిడి సోమయ్య, టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడుఈ నెల 25 వ తేదీన ఉదయం 11:00 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 'చలో హైదరాబాద్–––ఐడపీఆర్ ఆఫీస్' నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యం, వివక్షాపూరిత వైఖరికి నిరసనగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లలో పాత్రికేయ వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల చూపుతున్న తీవ్ర వివక్షకు ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టమైన సాక్ష్యమని ఆయన నొక్కి చెప్పారు. బడ్జెట్‌లో పాత్రికేయుల సంక్షేమం గురించి, వారి శ్రేయస్సు గురించి ఒక్క మాట కూడా ప్రస్తావించకపోవడం దిగ్భ్రాంతికరమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, పాత్రికేయులకు కనీస కొత్త అక్రిడిటేషన్ కార్డులు లేదా ఆరోగ్య కార్డులు కూడా జారీ చేయడంలో విఫలమైందని ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, పాత్రికేయులకు గృహ స్థలాల కేటాయింపుపై అసలు చర్చ జరగడం లేదని, సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి ఈ స్థలాలను అందించే బాధ్యత నుండి ప్రభుత్వం తప్పించుకుంటోందని ఆయన ఆరోపించారు. మీడియా అకాడమీకి ఇంకా పాలక మండలిని ఏర్పాటు చేయకపోవడాన్ని ఆయన విమర్శించారు. అనేక ఇతర రాష్ట్రాల్లో పదవీ విరమణ చేసిన పాత్రికేయులు పింఛన్లు పొందుతుండగా అది చూసి కూడా మన పాలకులు మన రాష్ట్రంలో ఉన్న విలేకరులపై చవితి తల్లి ప్రేమ కురిపిస్తున్నారు.

## అత్యాచార నిందితుడికి జైలు శిక్ష

**జిల్లా ఎస్పీ మెహ్రా**



వికారాబాద్ జిల్లా, మార్చి 23 నగర నిజం : అత్యాచారం కేసులో నిందితుడికి కోర్టు పదేళ్ల కారాగార శిక్షతో పాటు 12 వేల రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా పోలీసు అధికారి స్నేహ మెహ్రా తెలిపారు. 2016 సంవత్సరంలో పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో ఈ తీర్పు సోమవారం వెలువడింది.పరిగి మండలంలోని ఒక గ్రామానికి చెందిన సుక్కాని అంజయ్య (37)పై 2016లో అత్యాచారం, బెదిరింపుల ఆరోపణలతో భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 376, 506 కింద కేసు నమోదైంది. ఈ కేసు విచారణ వికారాబాద్‌లోని మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానంలో కొనసాగింది.పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి చంద్ర కిషోర్, నిందితుడు అంజయ్యను దోషిగా నిర్ధారిస్తూ 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 12 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా చేయడంలో కృషి చేసిన అధికారులను జిల్లా పోలీసు అధికారి అభినందించారు. దర్యాప్తు అధికారులుగా పనిచేసిన నాగేష్, ప్రసాద్, ప్రస్తుత సి ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ హెచ్ ఓ మోహన్ కృష్ణల సేవలను ప్రశంసించారు. అలాగే కోర్టులో వాదనలు వినిపించిన అదనపు ప్రజాప్రతినిధి న్యాయవాది మెరాజ్ ఫిర్దౌస్, సి డి ఓ జగన్ మోహన్ రెడ్డి, కోర్టు లైజన్ అధికారి నిరంజన్ గౌడ్‌ల పనితీరును కొనియాడారు.మహిళల భద్రత విషయంలో జిల్లా పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని, నేరస్థులు చట్టం నుండి తప్పించుకోలేరని హెచ్చరించారు.

## నగరనిజం జిల్లా అనుబంధం

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణికి 135 ఫిర్యాదులు ,కలెక్టర్ దీపక్ తివారి**






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వచ్చిన వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 135 పిర్యాదులు స్వీకరించారు.ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా డి పి ఓ ,పంచాయతీ రాజ్, గృహ నిర్మాణము డీఆర్‌డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్‌లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు.99 రోజుల ప్రజా పాలన –– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ , జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు,.ప్రజా ప్రతినిధులునిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి ,జడ్.పి సి ఇ ఓ సుధీర్, డి ఆర్ఓ మంగీ లాల్ ,డి ఆర్ డి ఓ శ్రీనివాస్ ,ఆర్ డి ఓ వాసు చంద్ర,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నగరనిజం

24 మంగళవారం,మార్చి,2026

# 31న భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవాలు

**శ్రీ మహావీర్ జైన్ సేవ సంఘ్**



హైదరాబాద్ మార్చ్ 23 (నగరనిజం న్యూ స్); భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవాలను 2026, మార్చ్ 31న సికింద్రాబాద్, ఇంపీరియల్ గార్డెన్స్ లో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ మహావీర్ జైన్ సేవ సంఘ్, త్రినగర్, తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో శ్రీ మహావీర్ జైన్ సేవ సంఘ్, త్రినగర్, తెలంగాణ కోర్ కమిటీ సభ్యులు ప్రదీప్ సురానా, పరస్ ర్యాంక, కిషోర్ ముథా, మహావీర్ టాటెడ్, జై ప్రకాష్ ముఖాన, విజయ్ సూరన, నేమి ముఖాన, పవన్ పాండియ, సురేష్ బోహ్రా, కైలాష్ మండోత్, ఘేవర్ కొఠారి, దినేష్ జైన్ లు మాట్లాడుతూ తాను గ్రహించిన శాశ్వత సత్యాన్ని ప్రజలకు బోధించిన జైనమత 24వ తీర్థంకరుడైన వర్ధమాన భగవాన్ మహావీరుదని తెలిపారు. భగవాన్ మహావీర్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 31 తేదీన ఉదయం తొమ్మిది గంటలకు తాడ్ బాన్ హనుమాన్ దేవాలయం నుండి ఇంపీరియల్ గార్డెన్, సికింద్రాబాద్ వరకు మహావీరుని విగ్రహాన్ని అలంకరించిన రథయాత్ర మరియు "వర్గోద" వైభవోపేతమైన ఆధ్యాత్మిక ఊరేగింపు ను నిర్వహిస్తున్నట్లు అనంతరం ఉదయం పది గంటలకు ఇంపీరియల్ గార్డెన్ లో ఉత్సాహభరితమైన ధర్మ సభ జరుగుతుందని తెలిపారు. జంట నగరాల నుండే కాకుండా తెలంగాణ రాష్ట్ర నలుమూలలనుండి వేలాదిమంది జైన భక్తులు హాజరైతారని. పూజ్య జైన సన్యాసులు, సన్యాసినులు ధర్మ సభలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు, శాంతి, కరుణ, వినయం, నిస్వార్థత మరియు ఆధ్యాత్మిక జాగృతి సందేశంతో జీవించాలనే లక్ష్యంతో ప్రార్థనలు చేస్తారని, భగవాన్ మహావీరుని బోధనలు జైన తత్వశాస్త్రానికి మూల సూత్రాలుగా ఉన్నా అహింస, సత్యం, అస్తేయ, బ్రహ్మచర్యం, అపరిగ్రహం వంటివి బోధిస్తారని వారు తెలిపారు. ఈ ధర్మ సభలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు వివిధ జైన మండళ్లు ఏర్పాటు చేసిన స్టాల్ లలో ప్రసాదం, పానీయాలు ఉచితంగా పంపిణి చేస్తారని వెల్లడించారు. ఈ రథయాత్ర, ధర్మ సభలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ వారు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా భగవాన్ మహావీర్ 2625వ జయంతోత్సవల బ్రోచర్ ను వారు విడుదల చేసారు.

# ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎరుకలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

**ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి డిమాండ్-**




హైదరాబాద్ మార్చ్ 23 (నగరనిజం న్యూస్); ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎరుకలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కెమసారం తిరుపతి డిమాండ్ చేసారు. రాష్ట్రంలో 8 లక్షల జనాభా కలిగి ఉన్న ఎరుకల ప్రజల కోసం ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నేరవేర్చకపోవడం బాధకరం అని అన్నారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర నేతలు తిరుపతి, సంపత్, పుష్ప, శేఖర్, కుమారస్వామి, వెంకటేష్, వివిధ జిల్లాల నేతలు సాయిలు, ఎల్లయ్య, ఓదెలు, తిరుపతి, నగేష్, పోచయ్య, శ్రీను, లలిత తో కలిసి అయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 3 ఏళ్ళు గడుస్తున్నా మూడవ బడ్జెట్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఎరుకల కులస్తులకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించక పోవడం దారుణం అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూములలో అక్కడక్కడ గ్రామీణా ప్రాంతాల్లో పందులు పెంచుకోవడానికి షెడ్లు నిర్మించుకున్న ఎరుకల కులస్తులపై అగ్రవర్ణాలు దాడులు చేస్తున్నాయని అన్నారు. పందుల పెంపకందారులకు ప్రతి కుంటుంబానికి 5 ఎకరాల భూమి ఇవ్వాలన్నారు. ప్రత్యేక ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ఇండ్లు లేని ప్రతి ఎరుకల కుటుంబానికి 100 గజాల స్థలం కేటాయించి ఇడ్లు కట్టించి ఇవ్వాలన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రతి ఎరుకల కుటుంబానికి రూ.10 లక్షల ఋణాలు ఇవ్వాలని అన్నారు. 33 జిల్లా కేంద్రంలో ఏకలవ్య విగ్రహం ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలన్నారు. ప్రత్యేక ఎస్టీ కమీషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల్లో ఉన్న ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

# బీసీ జాబితాలో ఉన్న వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**రూ.1000 కోట్లు తో వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలుమల్లు డిమాండ్**



హైదరాబాద్ మార్చ్ 23 (నగరనిజం న్యూస్ ); భారత్ జోడోయాత్ర సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి ఇచ్చిన హామీ ప్రకారం బీసీ జాబితాలో ఉన్న వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఐలుమల్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో-తెలంగాణ వడ్డెర సంఘం ప్రధాన కార్యదర్శిలు వరికుప్పల వెంకటేష్, కుంచపు దేవరాజు తో కల్సి మాట్లాడారు.మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 27 నెలలు గడుస్తున్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి వడ్డెర్ల గురించి మాట్లాడిన దాఖలాలు ఎక్కడా లేవన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరులను గాలికి వదిలేసిందని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి బడ్జెట్ లో రూ.1000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. 24 గంటల్లో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోతే వేలాది మంది వడ్డెరులను ఏకం ప్రస్తుత సమావేశాలను అడ్డుకుని అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రేటర్ ప్రధాన కార్యదర్శి డేరంగుల తిరుపతయ్య, ఉపాధ్యక్షులు చెరుకూరి ఇద్దయ్య, వంజల నాగేష్, రాష్ట్ర కార్యదర్శి సంపంగి రామకృష్ణ, వడిదల అంజయ్య, రంగారెడ్డి జిల్లా సలహాదారు ఓర్సు వెంకటరావు, రాష్ట్ర కార్యదర్శి రాజు ఓర్సు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఆశయాలను సాధిద్దాం: సిఐటియు



కొల్లాపూర్ మార్చి23 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో షహీద్ భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవ్ ల 95 వర్ధంతిని భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవుల కు ఱఖీ× మండల నాయకులు రామంజి అధ్యక్షతన పూలమాలవేసి కొవ్వొత్తులు వెలిగిస్తూ నివాళులర్పించారు, తమ ప్రాణాలను దేశం కోసం తృణ ప్రాయంగా అర్పించిన రోజు వారికి విప్లవ జోహార్లుఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ...అంతరాలు, వివక్షతలు లేని,శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఒరికొయ్యలకు ఊయల లూగిన విప్లవ వీర కిశోరాలు ,నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ సుఖదేవ్ లు మనకు దూరమైన రోజని వారికి విప్లవ జోహార్లు, ఏదైనా నమ్మే ముందు దానిని ప్రశ్నించాలని, విచక్షణతో ఆలోచించడం ముఖ్యమని, మతం అనేది మనిషి బలహీనతకు సంకేతం అని, మనుషులను విడదీసే వ్యవస్థను భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు.నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్ళిపోవడం కాదు, సామాన్యుడు, కార్మికుడు, రైతు ప్రతి ఒక్కరూ దోపిడీకి గురికాకుండా జీవించగలగడం అని నమ్మారు భగత్ సింగ్ వారి ఆశయాల కొనసాగింపులో పనిచేద్దాం. ప్రజలను దోపిడీ చేస్తున్న పాలకుల విధానాలపై పోరాడుదాం, యువత భగత్ సింగ్ స్ఫూర్తితో సమాజంలో జరుగుతున్న అసమనత్వంపై ప్రశ్నించాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ నాయకులు, గణేష్, నాయుడు, కిరణ్, ఉద్దేశ్, విష్ణు, భాస్కర్, రాకేష్, బన్నీ, చింటూ, బాబు, మల్లేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ దేశభక్తి యువతకు ఆదర్శప్రాయం: కృష్ణవేణి



కొల్లాపూర్ మార్చి 23 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) షాహిద్ భగత్ సింగ్ దేశభక్తి త్యాగం యువతకు ఆదర్శప్రాయమని కేతపల్లి ఉపసర్పంచ్, మహిళ జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. పానగల్ మండలం కేతేపల్లి లో సిపిఐ ఆధ్వర్యంలో షహీద్ భగత్ సింగ్, సుఖదేవ్ రాజ్ గురు ల 95వ వర్ధంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్రకాంక్షను దేశ ప్రజల్లో ప్రజ్వలింప చేసేందుకు పార్లమెంటులో పొగ బాంబు వేసి పట్టుబడి, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదించారన్నారు. జైల్లో పెట్టిన క్షమాభిక్షను కోరకుండా దేశ స్వాతంత్రం కోసం ఉరికంబం ఎక్కారన్నారు. ఆయన త్యాగం దేశభక్తి చిరస్మరణీయమని కొనియాడారు. నేటి యువత తప్పుదారి పడుతోందని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం అంకితం కావాలన్నారు. వరకట్న దురాచారం, మత్తు పదార్థాలు, బాల్య వివాహాలు, అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. వార్డు సభ్యులు కుర్మమ్మ, ఆంజనేయులు, మాజీ వార్డు సభ్యుడు ఖమ్మావుల పెంటయ్య, సిపిఐ కేతేపల్లి శాఖ మాజీ కార్యదర్శి ఆంజనేయులు, కాశన్న, బొక్కలమ్మ, సుమిత్ర, బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జి.ఓ. 84కు వ్యతిరేకంగా తెలంగాణ అసెంబ్లీ వద్ద భారీ నిరసనకు టిఓఎంఓ పిలుపు




హైదరాబాద్ మార్చ్ 23 (నగరనిజం న్యూ స్);తెలంగాణ అవుట్డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ (టూమీ) హైదరాబాద్ నగరమంతటా విస్తృత స్థాయిలో ప్రజల దృష్టిని ఆకర్షించే అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ క్రమంలో మెట్రో పిల్లర్లు మరియు హోర్డింగ్స్ల ప్రధాన సందేశాలను ప్రదర్శిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి దృష్టిని ఆకర్షించేందుకు చర్యలు చేపట్టింది.ఈ ప్రదర్శనల ద్వారా "హోర్డింగ్స్ను కాపాడండి" అనే నినాదంతో పాటు జి.ఓ. నం. 84ను పునర్విమర్శించాలని టూమీ ప్రభుత్వను కోరింది. ప్రస్తుత విధానం అవుట్డోర్ ప్రకటన రంగానికి తీవ్ర ముప్పుగా మారుతుందని, ఈ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న దాదాపు లక్షమంది ఉపాధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని సంఘం ఆందోళన వ్యక్తం చేసింది.ఇంకా తమ నిరసనలను మరింత ఉధృతం చేస్తూ, రాబోయే రోజుల్లో తెలంగాణ అసెంబ్లీ సమీపంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు టూమీ ప్రకటించింది. జి.ఓ. నం. 84ను పూర్తిగా రద్దు చేయాలని లేదా సవరణలు చేయాలని తమ డిమాండ్ను మరింత బలంగా వినిపించనున్నట్లు తెలిపింది.

# బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం



హైదరాబాద్ మార్చ్ 23 (నగరనిజం న్యూస్);బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికనున రాష్ట్ర నాయకత్వం నిర్ణయించడం మానేయాలని సూచించారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అభ్యర్థులను తామే బరిలోకి దించుతామని స్పష్టం చేశారు.రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి నేను ఇప్పటికే సర్వేలు చేశాం.. మా అభ్యర్థులను మేమే నిర్ణయిస్తామని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల డివిజన్ అధ్యక్షుల ఎంపిక కోసం వేసిన అభ్యర్థుల జాబితా విషయంలో తనకు ఇప్పటికీ సమాచారం ఇవ్వలేదని తెలిపారు. పార్టీ నిర్ణయాల్లో నాకు కనీసం సమాచారం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీనియర్ నేతగా తనకు ఒక గుర్తింపు ఉందని.. బీజేపీ దాన్ని కాపాడుకోవాలని ఈటల రాజేందర్ సూచించారు. సోషల్ మీడియాలో నాపై వస్తున్న నెగెటివ్ కామెంట్స్ వెనకాల బీజేపీ పార్టీ నేతలే ఉన్నారని తెలిపారు. సొంత పార్టీ నేతలే నాపై నెగెటివ్ క్యాంపెయిన్ చేయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుల ముందే ఈటల రాజేందర్ ఇలా ఆగ్రహం వ్యక్తం చేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

# ఈఏపి సెట్ విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్కులు, పెన్నులు అందజేసిన

**తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్. శరణు బసప్ప**




నగర నిజం,తాండూర్ ప్రతినిధి మార్చి 23:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కాలేజీలో తాండూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప ఆధ్వర్యంలో.. కోచింగ్ తీసుకుంటున్న ఈఏపి సెట్ విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్కులు, పెన్నులు అందజేసారు.ఈ కార్యక్రమానికి ఆర్.బి.ఓ.ఎల్ ఎండి బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి హాజరై విద్యార్థులకు లాంగ్ నోట్ బుక్లు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు శరణు బసప్ప మాట్లాడుతూ.. తాండూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ముఖ్యంగా విద్యా, వైద్యం, కంటి తదితర రంగాలలో సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు దూసుకుపోతున్నా మని వివరించారు. సేవే తమ మార్గమని అన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి నటరాజు, కోశాధికారి గౌరీ శంకర్, సభ్యులు గోపాల్ కృష్ణ, బసనప్ప, సంగప్ప, జయంత్, ఓం ప్రకాష్ సోమని, వినోద్ జైన్, ప్రిన్సిపల్ నరేందర్, రామకృష్ణ, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహోన్నత చరిత్ర వెలుగులోకి రావాలి

## మేము సైతం ఆవిష్కరణలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



కూకట్పల్లి మార్చి 23,(నగర నిజం ప్రతినిధి) :ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఘనమైన చారిత్రక వైభవం భావి తరాలకు తెలియజేసేందుకు “మేము సైతం” స్వచ్ఛంద సంస్థ ద్వారా జర్నలిస్టులు ముందుకు రావడం ఆదర్శనీయం అభినందనీయం అని తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి మీడియా సెల్ అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని ప్రెకాస స్టూడియోలో మేము సైతం బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా విచ్చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మేము సైతం బ్రోచర్ ను ఆవిష్కరించారు. హైదరాబాద్, రంగారెడ్డి, మల్కాజిగిరి, మేడ్చల్, వికారాబాద్ జిల్లాల సమగ్ర రూపాన్ని, చరిత్రను కళ్ళకు కట్టేలా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. చరిత్ర కనుమరుగు కాకుండా భావితరాలకు అందించే బాధ్యత జర్నలిస్టులు తీసుకోవడం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. సభ ప్రారంభకులుగా విచ్చేసిన తెలంగాణ సమాచార హక్కు కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ మేము సైతం సంస్థ తలపెట్టిన బృహత్తర కార్యక్రమం అద్భుతం అని, తాను సైతం భాగస్వామినై బాధ్యతగా తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. టీజీఎస్సీ ,డిడిఎంఎస్ఏ అధ్యక్షుడు ఉప్పు సత్యనారాయణ, సభాధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్ట్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఇప్పటికే భాగ్యనగర చరిత్ర ఎన్నో గ్రంథాల రూపంలోకి వచ్చినా ఏదీ సమగ్రంగా లేదని, జర్నలిస్టులు ఒక బాధ్యతగా ఈ ఐదు జిల్లాల్లోని మట్టిలో మాణిక్యాలను గుర్తించి వెలుగులోకి తెచ్చి భవిష్యత్ తరాలకు గొప్ప స్ఫూర్తి గ్రంథంగా అందించాలని సూచించారు. సీనియర్ పాత్రికేయులు ఎం. ప్రతాప్, పిసాటి జంగారెడ్డి, పైళ్ళ విఠల్ రెడ్డి, ఎర్ర యాకయ్య, తేళ్ల హరికృష్ణ, వినయ్ కుమార్ పాల్గొన్నారు. ప్రేకాస స్టూడియో యజమానులు సవిత మట్ల, ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మేము సైతం కార్యక్రమం లో జరిగిన సంగీత విభావరిలో గాయకులు రాగరేఖ, కార్తికేయ తదితరులు చక్కని పాటలు ఆలపించి ఆకట్టుకున్నారు.

# జిల్లాలో ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించిన సర్వే పనులు పూర్తి చేయాలని

**అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**






వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 23 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి పెండింగ్లో ఉన్న సర్వే పనుల్ని వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం నాడు కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో కొనసాగుతున్న పలు నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ అంశాలపై అధికారులతో చర్చించారు. కర్నె తాండ లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి పెండింగ్ 34 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్ పూర్తి అయినప్పటికీ ఇంకా సర్వే పూర్తి చేయకపోవడంపై సర్వే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో వారంలోపు ఈ 34 ఎకరాల సర్వే పూర్తి చేసి, మార్చి 31 నాటికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ పబ్లిష్ చేసే విధంగా అడుగులు పడాలని ఆదేశించారు. జిల్లాలో గణపసముద్రం ప్రాజెక్టులో భాగంగా పెండింగ్లో ఉన్న 197 ఎకరాల భూసేకరణకు సర్వే పూర్తి అయిందని, ప్రిలిమినరీ నోటిఫికేషన్ మార్చి 31 లోపు పూర్తి చేయాలన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద డి 1, డి 5, డి 8, ప్యాకేజ్ 29 కు సంబంధించి 92 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్ 2 వారాలలోపు కంప్లీట్ చేయాలని, పెగ్ మార్కింగ్ తో పాటే సర్వే విభాగం అధికారులు ఎంజాయ్మెంట్ సర్వే కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాన్ చెరువుకు సంబంధించి 18.82 ఎకరాల భూసేకరణకు పెగ్ మార్కింగ్, సర్వే ఏకకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలివేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. నీటి సరఫరా నిర్వహణకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే ఇప్పుడే పరిష్కరించుకోవాలని సూచించారు. గతేడాది సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, లైన్లను మరోసారి సరిచూసుకొని ఈ ఏడాది అటువంటి సమస్యలు తలెత్తకుండా తెలియజేశారు.సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటిపారుదల శాఖ ఎస్ ఈ చంద్రశేఖర్, సర్వే ఏడి శ్రీనివాసులు, మిషన్ భగీరథ అధికారులు, ఇతర రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హిస్ హోలినెస్ చిన్న జీయర్ స్వామిజీ చేతుల మీదుగా లోర్ రిసార్ట్స్ , కన్వెన్షన్స్ ఘన ప్రారంభం

**హైదరాబాద్ వేడుకల ప్రపంచంలో కొత్త అధ్యాయం**





కుత్బుల్లాపూర్, మార్చి 23 (నగర నిజం ప్రతినిధి): హైదరాబాద్ నగరంలో వేడుకలు, వివాహాలు మరియు కార్పొరేట్ కార్యక్రమాలకు నూతన ఆధునిక గమ్యస్థలంగా రూపొందించిన లోర్ రిసార్ట్స్ ఒ కన్వెన్షన్స్ ఘనంగా ప్రారంభించబడింది. షంషాబాద్లోని స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీ సమీపంలో నిర్మితమైన ఈ ప్రాంగణాన్ని హిస్ హోలినెస్ చిన్న జీయర్ స్వామిజీ ఆశీర్వాదాలతో సాంప్రదాయ పద్ధతిలో ప్రారంభించారు.సోమవారం మధ్యాహ్నం 3:30 గంటలకు దీపప్రజ్వలన, పూజా కార్యక్రమాలతో ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖులు, ఆహ్వానితులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆలోచనాత్మకంగా రూపకల్పన చేసిన విశాలమైన ప్రాంగణంలో విస్తరించిన ఈ రిసార్ట్ను వివాహాలు, సామాజిక వేడుకలు, కార్పొరేట్ సమావేశాలు మరియు ప్రత్యేక ఈవెంట్ల కోసం అనువైన వన్-స్టాప్ డెస్టినేషన్గా పరిచయం చేశారు. సన్నిహితంగా 100 మంది అతిథులతో జరిగే వేడుకల నుండి 5000 మంది వరకు నిర్వహించగలిగే భారీ ఈవెంట్ల వరకు నిర్వహించే సామర్థ్యం ఈ ప్రాంగణానికి ఉంది.ఆధునిక నిర్మాణ శైలి, ఆకర్షణీయమైన ల్యాండ్స్కేప్ల సమ్మేళనంగా రూపొందించిన ఈ ప్రాపర్టీలో ఇండోర్, అవుట్డోర్ వేదికలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. అతిథుల సౌకర్యం, వినియోగ సౌలభ్యం, సౌందర్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి భాగాన్ని రూపొందించారు. విమానాశ్రయం మరియు ప్రధాన ప్రదేశాలకు సమీపంలో ఉండటం వల్ల స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల అతిథులకు కూడా ఇది సౌకర్యవంతంగా ఉంటుంది.ఈ ప్రాజెక్టుకు వ్యాపారవేత్త లోహితా రెడ్డి నాయకత్వం వహించారు. నిర్మాణం, హాస్పిటాలిటీ, విద్య రంగాల్లో అనుభవం కలిగిన ఆమె సాంకేతిక పరిజ్ఞానం మరియు వ్యూహాత్మక దృష్టిని సమన్వయం చేసి ఈ ప్రాంగణాన్ని రూపుదిద్దించారు. అలాగే నార్త్ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్గా కూడా ఆమె కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఈ సందర్భంగా లోహితా రెడ్డి మాట్లాడుతూ, లోర్ రిసార్ట్స్ ఒ కన్వెన్షన్స్ను కేవలం ఒక వేదికగా కాకుండా ప్రతి వేడుక ఒక గుర్తుండిపోయే అనుభవంగా మారేలా రూపకల్పన చేశామని తెలిపారు. “లివ్ యువర్ లోర్” అనే భావనతో ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేశామని, ప్రతి కార్యక్రమానికి వైభవం, ప్రత్యేకతను అందించడం లక్ష్యమని పేర్కొన్నారు.విశాలమైన మౌలిక సదుపాయాలు, అనువైన వేదికలు, అతిథి కేంద్రిత ప్రణాళికతో లోర్ రిసార్ట్స్ ఒ కన్వెన్షన్స్ హైదరాబాద్లో వేడుకల ప్రపంచానికి కొత్త గుర్తింపుగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

**భూవివాదాల్లో పోలీసు జోక్యం పరిమితం కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి**
**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ఐపీఎస్**







వనపర్తి జిల్లా నగర నిజం మార్చి 23 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) సోమవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 12 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీశ్రీ సునిత రెడ్డి ఐపీఎస్ కి ఫిర్యాదులు అందించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును చట్టబద్ధంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా భూ సంబంధిత వివాదాలు సివిల్ స్వభావం కలిగినవిగా ఉండడంతో, వాటిని కోర్టుల ద్వారా పరిష్కరించుకోవడం ఉత్తమమని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధ మార్గాల్లో పరిష్కరించుకోవడం చాలా ముఖ్యం భూవివాదాలు వంటి అంశాలు పోలీసు పరిధికి మించినవి. అలాంటి సమస్యల కోసం కోర్టును ఆశ్రయించడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుంది. పోలీసుశాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుంది. ఎవరైనా మోసపూరిత చర్యలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలి. ప్రజల భద్రత, న్యాయం మా ప్రధాన కర్తవ్యమని ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, న్యాయం లక్ష్యంగా పోలీసుశాఖ ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ గారు తెలిపారు.ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 12 ఫిర్యాదుల్లో 04 - భార్యభర్తల పిర్యాదులు07 - భూతగాదాల ఫిర్యాదులు01 - పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి. జిల్లా ఎస్పీ పేర్కొన్నారు

# శుభ క్షేత్ర పేరిట ‘అశుభ’ మాయాజాలం











**పటాన్‌చేరులో కోట్లాది రూపాయల మోసం!**

**సభ్యత్వాల పేరిట రూ. 5 లక్షల చొప్పున వసూలు**

**32 మంది బాధితుల ఆవేదన; పోలీసులకు ఫిర్యాదు**

**ప్రధాన నిందితులు హేమకాంత్ రెడ్డి, బండి శివకుమార్ పరారీ**

నగర నిజం సంగారెడ్డి జిల్లా పటాన్‌చేరు, మార్చి 23: అమాయక ప్రజల ఆశలను పెట్టుబడిగా మలుచుకుని, రియల్ ఎస్టేట్ మరియు క్యాష్‌బ్యాక్ ఆఫర్ల పేరిట “శుభ క్షేత్ర కంపెనీ” నిర్వహించిన ఘరానా మోసం పటాన్‌చేరులో వెలుగులోకి వచ్చింది. భారీ లాభాలు, స్థలాల ఆశ చూపి సుమారు 32 మంది బాధితుల నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసి నిందితులు చేతులెత్తేశారు.

### నమ్మించి నట్టేట ముంచారు

.బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. హేమకాంత్ రెడ్డి మరియు బండి శివకుమార్ అనే వ్యక్తులు కలిసి ఈ మోసానికి తెరలేపారు. రామావత్ మధు అనే వ్యక్తిని కంపెనీ చైర్మన్‌గా చూపిస్తూ బాధితులను నమ్మించారు. ప్రతి సభ్యుడి నుంచి రూ. 5 లక్షలు వసూలు చేశారు. ఈ మొత్తాన్ని ‘గోకుల నందన ఇన్ఫ్రా కంపెనీ’ ఖాతాలో జమ చేయించి, ఆ తర్వాత చాకచక్యంగా హేమకాంత్ రెడ్డి కుమార్తె పేరిట ఉన్న ‘బృంద శ్రీ ఇంజనీరింగ్ వర్క్స్’ ఖాతాకు మళ్లించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### మాయ మాటల గాలం.

బాధితులను ఆకర్షించడానికి నిందితులు అద్భుతమైన ఆఫర్లను ప్రకటించారు:నారాయణఖేడ్ పరిధిలో 102 గజాల స్థలం,42 నెలల పాటు నెలకు రూ. 25,000 క్యాష్‌బ్యాక్,రూ. 5 లక్షల ప్రమాద బీమా పాలసీ.

ప్రారంభంలో కేవలం ఒక నెల మాత్రమే రూ. 25,000 చెల్లించి, ఆపై మొహం చాటేశారు. బాధితులను నమ్మించడానికి వీరు గోవా టూర్లు, రిసార్టులలో విందు భోజనాలు ఏర్పాటు చేసి బురిడి కొట్టించారు.

### అగ్రిమెంట్‌లలో మోసం..

నిందితులు తెలివిగా అగ్రిమెంట్ పత్రాలను రామావత్ మధు పేరిట సిద్ధం చేసి, సంతకాలు మాత్రం హేమకాంత్ రెడ్డి, బండి శివకుమార్లే చేశారు. తీరా డబ్బులు అడిగితే.. తమకు సంబంధం లేదని, అంతా మధు చూసుకుంటాడని బెదిరింపులకు దిగుతున్నారు. ప్రస్తుతం హేమకాంత్ రెడ్డి పటాన్‌చేరు నుండి పరారైనట్లు సమాచారం. అందింది.తాము మోసపోయామని గ్రహించిన 32 మంది బాధితులు పటాన్‌చేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నిందితులపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. తమకు న్యాయం చేయాలని, కష్టపడి సంపాదించుకున్న డబ్బును తిరిగి ఇప్పించాలని బాధితులు ఈ సందర్భంగా మీడియా వేదికగా కోరుతున్నారు.

# ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం కల్పించాలి



రంగారెడ్డి, 23 మార్చి (నగర నిజం) : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 53 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత కలిసి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ పరిష్కారం దిశగా కృషి చేయాలని సూచించారు. నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన 10, ఇతర శాఖలకు చెందిన 43 ఫిర్యాదులు వచ్చాయి. మొత్తం 53 అర్జీలను సంబంధిత అధికారుల ద్వారా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నగరనిజం
24 మంగళవారం,మార్చి,2026

# అసెంబ్లీ ముట్టడికి అడ్డుకట్ట

## గృహనిర్బంధంపై బీజేపీ నేత ఆగ్రహం



ఎల్బీనగర్, మార్చి 23 (నగర నిజం): అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని మాజీ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి విమర్శించారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడికి హాజరయ్యేందుకు బయలుదేరిన సమయంలో పోలీసులు తనను అడ్డుకుని గృహనిర్బంధం చేశారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును నిరోధించడం సరైన విధానం కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డా. బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా అభిప్రాయాలను వ్యక్తం చేసే హక్కు కల్పించిందని గుర్తు చేశారు. అయితే, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హక్కులను పరిమితం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయించే వరకు బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేసిన ఆయన, ప్రజల సమస్యలపై తమ పార్టీ నిరంతరం ఉద్యమిస్తుందని చెప్పారు.అసెంబ్లీ ముట్టడికి వెళ్లనీయకుండా గృహనిర్బంధం చేయడంతో, ఆయన నాగోల్ డివిజన్‌లో జరుగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పలు కాలనీల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.పోలీసుల పర్యవేక్షణలోనే డివిజన్‌లో పర్యటించిన ఆయన, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

# గడ్డం చంద్రకళకు ఘనంగా నివాళి అర్పించిన గులాబీనేత కార్తీక్ రెడ్డి

**మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసిన కార్తీక్ రెడ్డి**





రాజేంద్రనగర్, మార్చి 23(నగరనిజం ప్రతినిధి):చేవెళ్ల నియోజకవర్గ మాజీ పార్లమెంట్ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి తల్లి గడ్డం చంద్రకళ ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అనారోగ్యంతో మృత్యువాత పడ్డ గడ్డం రంజిత్ రెడ్డి తల్లి గడ్డం చంద్రకళ పార్థివ దేహానికి సోమవారం నాడు ఆమె నివాసంలో ఘనంగా నివాళి అర్పించారు కార్తీక్ రెడ్డి. ఈ మేరకు గడ్డం చంద్రకళ హఠాన్మరణం పట్ల విచారం వ్యక్తం చేసిన కార్తీక్ రెడ్డి...ఆమె తన దేవుడైన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గడ్డం చంద్రకళ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

# అత్తాపూర్‌లో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ కొరడా

**అత్తాపూర్ సర్కిల్ -20 పరిధిలోని పరమారెడ్డి హిల్స్ ఫేస్ -2 లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన అధికారులు**

**అక్రమంగా నిర్మించిన పలుభవనాలు సీజ్**

**అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపుతామన్న అత్తాపూర్ డీసీ సమ్మయ్య**







రాజేంద్రనగర్, మార్చి23(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ రాజేంద్రనగర్ పరిధిలోని అత్తాపూర్ సర్కిల్– 20 లో చేపట్టిన పలు అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ అధికారులు కొరడా ఝులిపించారు. పరమా రెడ్డి హిల్స్ ఫేజ్ –2 లో నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు.... అనధికారికంగా నిర్మించిన పలు భవనాలను సీజ్ చేశారు. జీహెచ్ఎంసీ అత్తాపూర్ సర్కిల్ – 20 పరిధిలోని పరమారెడ్డి హిల్స్ ఫేజ్ –2 లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లుగా ఫిర్యాదులు అందినట్లు డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య సోమవారం నాడు మీడియాకు తెలిపారు. ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు పరమారెడ్డి హిల్స్ ఫేజ్ –2 కాలనీలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమ నిర్మాణాల బాగోతం వెలుగు చూసినట్లు ఆయన వివరించారు. పరమారెడ్డి హిల్స్ ఫేజ్ –2 కాలనీలోని ప్లాట్ నెంబర్ 12 కు సంబంధించి సదరు యజమాని రషీద్ నుస్రత్, ప్లాట్ నెంబర్ 32 లో మహమ్మద్ అఫ్రిప్, ప్లాట్ నెంబర్ 57 లో యజమాని వికార్ తయ్యబ్ మొదలగువారు అనుమతులకు విరుద్ధంగా మూడు, నాలుగు అంతస్తుల భవనాలు నిర్మించడం జరిగిందని డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య మీడియాకు వెల్లడించారు. కాగా మరికొందరు నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు నుండి సెట్ బ్యాక్ కాకుండా నిర్మాణాలు చేపట్టడం,మరికొందరు అక్రమంగా సెల్లార్లు, పెంట్ హౌస్ ల నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించామని ఆయన తెలిపారు.జీ ప్లస్ 2 భవన నిర్మాణాలకు అనుమతులు పొంది అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు గుర్తించిన టౌన్ ప్లానింగ్ అధికారులు.... వాటిని కూల్చి వేయడం జరిగిందని డిప్యూటీ సమ్మయ్య కమీషనర్ తెలిపారు.

**-అనుమతులు లేని భవనాలు సీజ్-**

**- డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య**

పరమా రెడ్డి హిల్స్ ఫేజ్ –2 లోని ప్లాట్ నంబర్ 6 లో యజమాని శుజాయుద్దీన్ అహ్మద్, ప్లాట్ నెంబర్ 42 లో యజమాని మహమ్మద్ జాఫరుద్దీన్ జీ ప్లస్ 2 కోసం ప్రణాళికలు రూపొందించి ఎలాంటి అనుమతులు లేకుండానే 3,4 అంతస్తులు నిర్మించినట్లు తేలిందని డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య మీడియాకు వివరించారు. ఈ నేపథ్యంలో జాఫరుద్దీన్ చేపట్టిన అక్రమ భవనాన్ని సీజ్ చేసినట్లు ఆయన ప్రకటించారు. జీహెచ్ఎంసీ చట్టం 1955 లోని సెక్షన్ 461(1) ప్రకారం పరమా రెడ్డి హిల్స్ ఫేజ్ –2 లో చేపట్టిన పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం, మరో భవనాన్ని సీజ్ చేయడం జరిగిందని డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య ప్రకటించారు. అత్తాపూర్ సర్కిల్ –20 పరిధిలో ఎక్కడైనా సరే నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

# గురువుల మార్గదర్శనంలో విద్యార్థులు నిర్దిష్ట ప్రణాళికతో సాధన చేస్తే విజయం తథ్యం

**ఆర్బిఓఎల్ ఎండి బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి**






నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 23 ::జిల్లా తాండూర్ పట్టణంలోని స్థానిక సిద్ధార్థ జూనియర్ కళాశాలలో హిందూ ధార్మిక పరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రీ ఈఏపి సెట్ కోచింగ్ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డిహాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా ప్రతి సబ్జెక్టు సమాజంపై విషయ పరిజ్ఞానం పెంచుకొని పోటీ పరీక్షలో విజయం సాధించాలి అని అన్నారు.అభ్యాసమే మనిషిని పరిపూర్ణునులుగ మారుస్తుంది. కాబట్టి విద్యార్థినిలు అందరూ ఏకాగ్రత, నిర్దిష్ట ప్రణాళికతో సాధన చేసి విద్యా రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలి అని వారు ఆకాంక్షించారు.గత సంవత్సరం తాండూర్ లో మొదటి సారిగా హిందూ ధార్మిక పరిషత్ వారు నిర్వహించిన ఉచిత శిక్షణ లో అనేక మంది విద్యార్థినులకు మంచి ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనే టాప్ కాలేజీల్లో సీట్లు సాధించడం జరిగిందని సంతోషం వ్యక్తి పరిచారు. ఈ సంవత్సరం కూడా బాలికల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని ఇలాగే మునుముందు ఎన్నో కార్యక్రమలు నిర్వహించడానికి మా వంతు సహకారం కూడా అందిస్తామని అన్నారు ముఖ్యంగా మా ఆర్బిఓఎల్ నుంచి..అనేక సంవత్సరాలుగా విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ధార్మిక పరిషత్ అధ్యక్షులు కరణం పురుషోత్తం రావు, తాండూరు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జి. నరేందర్, కోచింగ్ కన్వీనర్ రామకృష్ణ, హిందూ ధార్మిక పరిషత్ సభ్యులు ఓం ప్రకాష్ సోమాని, వినోద్ జైన్, పటేల్ విజయ్ కుమార్, జయంత్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**





మెదక్ బ్యూరో : మెదక్ జిల్లా జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు సన్నాహాలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరా, అటవీ, శ్రీ శిశ సంక్షేమ శాఖలు అధికారులందరితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సన్నాహాలు చేయాలని అధికారులు ఆదేశించారు. ఏప్రిల్ 15 నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలని సూచించారు. యాసంగి (రబీ) లో 4,45,466 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని స్వీకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. మెదక్ జిల్లాలో వన మహోత్సవంలో కార్యక్రమంలో లక్ష్యంగా మొక్కలు నాటి వాటి సంరక్షించాల్సిన బాధ్యత అధికారుల ది అన్నారు. ఈ సంవత్సరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లాకు 31.7 లక్షల మొక్కలు నాటాలని నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పటిష్ట కార్యచరణ తో సిద్ధంగా ఉండాలన్నారు. జూలై మొదటి వారంలో ప్రారంభించే ఈ కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సరీలలో ఎక్కడెక్కడ మొక్కలు లభ్యమవుతాయి ఏ ఏ మొక్కలు నాటాల్సి ఉంటుంది అలాగే 2027 టార్గెట్, 2028 లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిక అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు.బాల్యవివాహాలు నిషేధించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తక్కువ బరువు, ఎత్తు కలిగిన చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించాలన్నారు. తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి పరిత వెతిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి , ఇతర దరఖాస్తులను పరిశీలించి శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అధికారులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఘనంగా కరాటే బెల్ట్ పరీక్షలు నిర్వహణ




తూప్రాన్, 23 మార్చి (నగర నిజం) : తూప్రాన్ పట్టణంలో జ్ఞాని షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఆల్ కలర్ బెల్ట్స్ పరీక్షలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ అతిథుల హాజరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ఎస్సై గంగారాజు, మున్సిపల్ చైర్మన్ బూంది రజిని, రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమంత కాశి రెడ్డి, ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ రాధా కుమారి శ్రీనివాస్, తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ ఐలేష్ యాదవ్, గ్రాండ్ మాస్టర్ రంగు గణేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై గంగారాజు మాట్లాడుతూ పిల్లల్లో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెంపొందించడానికి కరాటే ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థుల్లో ఆరోగ్యం, ఫిట్‌నెస్, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇతర అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు పిల్లల భవిష్యత్తుకు ఉపయోగకరమని పేర్కొన్నారు.బెల్ట్ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ కష్టం, పట్టుదలతో విజయాన్ని సాధించారు. కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్జీవో అధ్యక్షుడు శివ గౌడ్ మాట్లాడుతూ ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు.అకాడమీ శిక్షకుడు మాస్టర్ కాశినాథ్ మాట్లాడుతూ పిల్లల సమగ్ర అభివృద్ధికి కరాటే శిక్షణ అవసరమని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రాథమిక పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## అన్నారం తండా స్కూల్ చరిత్రలో మైలురాయి











కొల్లాపూర్ మార్చి 23 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పాన్ గల్ మండలంలోని అన్నారం తండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో 2001 నుండి 2009 వరకు ఈ బడిలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయుడు ఉద్యోగం విరమణ పొందిన తరువాత తమ పూర్వ విద్యార్థులు తమ పాఠశాలకు ఆహ్వానించి అందరూ కలిసి తమ గురువకు వందనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు నేను ఉన్నత పాఠశాలలో చూసిన , కానీ ప్రైమరీ లో కూడ తమ గురువులను గుర్తు చేసుకునే విద్యార్థులు ఉన్నారని అన్నారం తండ పూర్వ విద్యార్థులు తెలియజేశారు. యాభై వేలు రూపాయలు ఖర్చుపెట్టి పెయింటింగ్ వేయించిన రాజు, శంకర్ డ్రస్సులు, డ్రాయింగ్ వేయించారు.వారి సేవలకు గ్రామస్తులు విద్యార్థులు అభినందించారు. మాస్టారు పాఠాలు వారు నేర్పిన సంస్కారం వలన చాలా మంది చాలా ఉన్నత స్థాయిలో లో ఉన్నారు, ఐ టి , డాక్టర్, ఇంజనీర్, ఇలా తమ కంటూ ఒక గుర్తింపు కు కారణం తెల్ల పేపర్ లాంటి తమలో మీరు రాపించిన ఆ స్వర్ణ అక్షరాలే మాస్టారు అని తమ ప్రైమరీ జ్ఞాపకాలను పంచుకోవడం జరిగింది. అదే విధంగా విద్యార్థుల పాఠశాల కోసం పెయింట్ బొమ్మలు, దుస్తులు, టీవీ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణమ్మ ఉపసర్పంచ్ బాల్య నాయక్ ముఖ్య అతిథిగా సుక శేఖర్ సార్ ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయ చెన్నమమద్దిలేటి డా కిరణ్ కుమార్,డా, సురేందర్, మొగులాలు,గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, స్పీచ్ నిర్వహించారు.

# సంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి పనులకు వేగం పెంచాలని కలెక్టర్ ఆదేశం

**అంగన్‌వాడీ, పాఠశాలలు, స్టేడియంల పనులు మార్చి 31లోగా పూర్తి చేయాలి**

**స్విమ్మింగ్ పూల్ ప్రారంభానికి వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచన**





మెదక్ బ్యూరో : నగర నిజం : సంగారెడ్డి, ఫిబ్రవరి 23: జిల్లాలో కొనసాగుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేసి నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, యువజన సంక్షేమ �డ క్రీడాభివృద్ధి, విద్యాశాఖ, శిశు సంక్షేమ, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం, నారాయణఖేడ్ స్పోర్ట్స్ స్టేడియం మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సంగారెడ్డిలో నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ ప్రారంభానికి తక్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలకు విద్యుతీకరణ, చిన్నపాటి మరమ్మత్తులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో చేపట్టిన సీసీ రోడ్లు, పాఠశాలల కాంపౌండ్ వాల్స్, మౌలిక వసతుల పనులను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.కేటాయించిన బడ్జెట్‌ను సమర్థవంతంగా వినియోగించి మార్చి 31లోగా అన్ని పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పూర్తయిన పనుల వివరాలను వెంటనే సమర్పించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డీడబ్ల్యూఓ లలిత కుమారి, సీపీఓ బాలశౌరి, స్పోర్ట్స్ అథారిటీ అధికారి అఖిలేష్ రెడ్డి, అదనపు డీఆర్‌డీఓ బాలరాజ్, డీఈఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రామేశ్వరంబండ మల్లన్న గుట్ట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్




నగర నిజం మార్చి23 సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని రామేశ్వరంబండ గ్రామ పరిధిలో గల మల్లన్న గుట్ట స్వామి దేవాలయంలో సోమవారం నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవం, జాతర మహోత్సవంలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్త, కౌన్సిలర్ అంతిరెడ్డి ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నర్కూడ వద్ద తెలంగాణ అభయాంజనేయ స్వామి 4వ వార్షికోత్సవ వేడుకలు

**బుక్క వేణుగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు**

**భక్తులకు అన్నదానం నిర్వహించిన బీజేపీ రాష్ట్ర నేత బుక్క వేణుగోపాల్ దంపతులు**







రాజేంద్రనగర్, మార్చి 23(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని నర్కూడ అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి నాలుగో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శంషాబాద్ మండలం లోని నర్కూడ వద్ద అమ్మపల్లి సీతారామచంద్రస్వామి ఆలయ ముఖద్వారానికి ఎదురుగా నాలుగేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ సొంత ఖర్చులతో అభయాంజనేయ స్వామి భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏటా ఇక్కడ వార్షికోత్సవ వేడుకలను బుక్క వేణుగోపాల్ దంపతులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ఆలవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం నాడు అభయాంజనేయ స్వామి నాల్గవ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం బుక్క వేణుగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో గణపతి హోమం తో వేడుకలు ప్రారంభమయ్యాయి. గణపతి హోమం అనంతరం అభయాంజనేయ స్వామి విగ్రహానికి అభిషేకం, అలంకరణ పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆ తర్వాత వార్షికోత్సవ వేడుకలకు హాజరైన భక్త జనానికి బుక్క వేణుగోపాల్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ బూరుకుంట సతీష్,బీజేపీ సీనియర్ నేతలు నాగేష్ గౌడ్, బుక్క ప్రవీణ్ (మాజీ ఎంపీటీసీ), కాంగ్రెస్ నేత అశోక్, బోద్ధం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ పట్టణంలో మార్మోగిన జై శ్రీరామ్ నామస్మరణ...

**వైభవంగా సీతారాముల ఊరేగింపు**

**ఇందిరానగర్ ఘనంగా శ్రీ సీతారాముల విగ్రహ పునర్ ప్రతిష్టాపన ఉత్సవాలు**





నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 23 :వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణమంతా సోమవారం రోజు జై శ్రీ రామ్ నామస్మరణతో మార్మోగింది.పట్టణంలోని ఇందిరా నగర్‌లో రామ మందిర దేవాలయంలో సీతారాముల విగ్రహా పునర్ ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.ఈ ఉత్సవాలను పురస్కరించుకుని తాండూరు పట్టణం భద్రేశ్వర చౌరస్తా నుంచి సీతారాముల మూల విరాట్ విగ్రహాల ఊరేగింపు చేపట్టారు. పట్టణంలోని పలు పురవీధుల్లో స్వామి వార్ల ఊరేగింపు శోభాయామానంగా కొనసాగింది. ఊరేగింపు ముందు బాజ భజంత్రీలు, కీర్తనల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల విద్యార్థులు ఊరేగింపులో పాల్గొని భజన, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని సీతారాములను కీర్తిస్తూ కీర్తనలు ఆలాపించారు.పుర వీధుల గుండా సీతారాముల ఊరేగింపు దేవాలయానికి చేరుకుంది. మరోవైపు సీతారాముల విగ్రహా ప్రతిష్టాపన సందర్భంగా దేవాలయంలో ఉదయం నుంచి పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోపూజ, హోమం, మంగళహారతి వంటి తదితర పూజ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.బుధవారం దేవాలయంలోశ్రీ సీతారాముల, లక్ష్మణ, హనుంతుడి విగ్రహాలతో పాటు ధ్వజస్థంభ ప్రతిష్టాపన, ప్రాణ ప్రతిష్ట నిర్వహించడం జరుగుతుందని దేవాలయ కమిటి సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమాలు 27వ తేది వరకు కొనసాగుతాయని, ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయడంతో పాటు స్వామి కృపపాత్రులు కాగలరని విజ్ఞప్తి చేశారు.





# అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను ఎప్పటికి ఆపలేరు

**బిజెపి మనోహరాబాద్ మండల అధ్యక్షులు బక్కా వెంకటేష్ గౌడ్**



మెదక్ బ్యూరో: నగర నిజం : తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బతుకులను ఆగం చేస్తూ, భావితరాలను భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక, కమీషన్ల పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలో “అసెంబ్లీ ముట్టడి” పిలుపుతో కార్యక్రమం లో భాగంగా బిజెపి నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఇలాంటి అక్రమ అరెస్ట్ లతో ప్రశ్నించే గొంతులను ఎప్పటికి ఆపలేరని ఇట్టి విషయాన్నీ కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని మనోహరబాద్ మండల బీజేపీ అధ్యక్షులు శ్రీ బక్క వెంకటేష్ గౌడ్ గారు అన్నారు.అరెస్ట్ చేసిన వారిలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి, మండల ఉపాధ్యక్షులు చాకలి మల్లేష్, మండల నాయకులు కుంట మహేష్ ముదిరాజ్, నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ ఉన్నారు.

# చిట్కుల్‌లో మిన్నంటిన ఆధ్యాత్మిక వేడుకలు...

**నీలం మధు ఆధ్వర్యంలో వైభవంగా శ్రీ సీతా రామచంద్రుని ఊరేగింపు..**
**కేరళ మేళం, కథాకళి, శివ నృత్యాలు, ఆంజనేయుడి వేషధారణతో ఆకట్టుకున్న ఊరేగింపు ఉత్సవాలు..**
**మహిళలతో కలిసి ఆ శ్రీరాముని గీతాలకు కోలాటం ఆడిన నీలం దంపతులు..**






నగర నిజం మార్చి 23 మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీ చిట్కుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు మూడవ రోజైన సోమవారం అత్యంత వైభవంగా కొనసాగాయి. సోమవారం ఉదయం నుండే ఆలయ ప్రాంగణంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య గోపూజ, మూలమంత్ర అనుష్ఠానములు, పురుష సూక్త హవనములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నీలం మధు దంపతులు స్వయంగా ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, లోక కల్యాణం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సోమవారం సాయంత్రం జి టి న్ కాలనీ నుండి ఐలమ్మ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సాగిన విగ్రహాల ఊరేగింపు కనువిందు చేసే సాంస్కృతిక ప్రదర్శనలతో చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జై శ్రీ రామ్ నినాదాలతో పుర వీధులు భక్తిభావంతో పులకించిపోయాయి. కేరళ కళాకారుల విన్యాసాలు , శివ తాండవ నృత్యాలు, ఆంజనేయుడి వేషధారణ ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి విగ్రహాల ఊరేగింపు లో కేరళ నుండి ప్రత్యేకంగా రప్పించిన కళాకారుల చెండ మేళం గ్రామం అంతటా ప్రతిధ్వనించాయి. పురాణ గాథలను కళ్లకు కట్టేలా ప్రదర్శించిన కథాకళి నృత్యం, వీక్షకులను మంత్రముగ్ధులను చేశాయి, శివ తాండవ నృత్యాలు ఊరేగింపుకు ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక శోభను తీసుకుని వచ్చాయి. ఈ సందర్భంగా శ్రీ రామ భక్తి గీతాలకు నీలం మధు దంపతులు మహిళలతో కలిసి కోలాటం ఆడుతూ భక్తి పర్యవశ్యంలో మునిగిపోయారు. ఆధ్యంతం భక్తిశ్రద్ధలతో కన్నుల పండుగ గా జరిగిన ఈ ఊరేగింపు వేడుకలను గ్రామ ప్రజలు ఆసక్తిగా తిలకించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం రద్దుపై కాంగ్రెస్ ఆందోళన తూప్రాన్ మండలంలో గ్రామ గ్రామానికి అవగాహన



మెదక్ బ్యూరో: నగర నిజం : కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను రద్దు చేసి, మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తూప్రాన్ మండలంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.సోమవారం యవాపూర్, కిష్టాపూర్, గుండారెడ్డిపల్లె, దాతర్ పల్లి, ఇస్లాంపూర్, ఇమాంపూర్ గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ విధానాలపై చర్చించారు.ఈ కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ, కేంద్రంలో పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చడం, నిధులను తగ్గించడం, కేంద్రం 60% –రాష్ట్రం 40% నిధుల విధానం అమలు చేయడం వంటి చర్యలతో గ్రామీణ కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. అలాగే, లేబర్ కోడ్ల ద్వారా కార్మికుల హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.దేశంలో ఇప్పటికే ఉపాధి లేక గిరిజనులు, కార్మికులు వలసలు వెళ్తున్న పరిస్థితుల్లో, యూపీఏ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకాన్ని రద్దు చేయడం దురదృష్టకరమని తెలిపారు.ఈ నేపథ్యంలో గ్రామాల్లో ఉపాధి కార్మికులు, రైతులతో సమావేశాలు నిర్వహించి వారికి అవగాహన కల్పించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు.

# రవీంద్ర భారతి వేదికగా ఘనంగా శివాంగి అవార్డుల ప్రదానం

## సామాజిక సేవకు గుర్తింపుగా లలిత యాదవ్ సత్కారం




ఎల్బీనగర్ మార్చి 23 (నగర నిజం) హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి వేదికగా పీపుల్ మీడియా ఆధ్వర్యంలో 'శివాంగి ఆత్మీయ పురస్కారాలు' కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. సమాజంలోని వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పలు రంగాలకు చెందిన ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ మేక లలిత యాదవ్ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సమాజ సేవ, మహిళా సాధికారత, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చేసిన కృషిని గుర్తిస్తూ నిర్వాహకులు ఆమెను 'శివాంగి అవార్డు'తో సత్కరించారు. శాలువా కప్పి, ప్రశంసాపత్రం, స్మారక చిహ్నం అందజేసి ఘనంగా గౌరవించారు. అవార్డు స్వీకరించిన అనంతరం మేక లలిత యాదవ్ మాట్లాడుతూ, ఈ గౌరవాన్ని తనపై నమ్మకంగా భావిస్తూ మరింత బాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. సమాజ సేవలో మరింతగా కృషి చేస్తూ మహిళల అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# శ్రీ సాయి నగర్ కాలనీలోని శ్రీ సాయి నగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం





నాగోల్/ నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి శ్రీ సాయి నగర్ కాలనీలోని శ్రీ సాయి నగర్ కాలనీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నాడు శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం సాయి నగర్ నాగార్జున స్కూల్ చౌరస్తాలో ఎంతో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడతూ ప్రతి ఏటా నిర్వహించినట్లే ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కళ్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున కాలనీవాసులందరూ, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాల కొరకు 88850 03699 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బి. రాజా, జనరల్ సెక్రటరీ జి. శ్రీనివాస్, ట్రెజరర్ ఎస్. మహాత్మా రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, ఆర్గనైజర్ నరసింహారెడ్డి, అడ్వైజర్ వై. మురళీధర్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. శ్రీధర్, కల్చరల్ సెక్రటరీ ఎస్.కె మూర్తి, జాయింట్ సెక్రెటరీ ఎం. వెంకటరమణ పాల్గొన్నారు.

# ప్రేయసి రావే స్థాయిలో విజయం సాధించాలి:శ్రీకాంత్

**పిఠాపురం లోఅలా మొదలైంది మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్**



హైదరాబాద్ :మార్చి 23 (నగర నిజం)ప్రేయసి రావే' సినిమాకి ముందు నేను చేసిన కొన్ని చిత్రాలు సరిగ్గా ఆడ లేదు. అప్పట్లో చంద్రమహేశ్ కొత్తవాడే అయినా నాతో తీసిన 'ప్రేయసి రావే' అద్భుతమైన విజయం సాధించింది. తను తీసిన తాజా చిత్రం 'పిఠాపురం లో అలా మొదలైంది' మా 'ప్రేయసి రావే' స్థాయిలో విజయం సాధించా లని కోరుకుంటున్నాను. మంచి కంటెంట్, కాన్సెప్ట్ దొరికితే మేమిద్దరం మరో సినిమా చేస్తాం" అని నటుడు శ్రీకాంత్ చెప్పారు. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్,మణిచందన,అన్నపూర్ణమ్మ ,సన్నీ, అఖిల్,విరాట్, సాయి, ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ప్రధాన పాత్రల్లో నటించిన 'చిత్రం 'పిఠాపురంలో అలా మొదలైంది' మహేశ్ చంద్ర దర్శకత్వంలో మహేశ్ చంద్ర –సినిమా టీమ్ బ్యానర్పై దుండిగళ్ళ బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్.ఎం. మురళి (గోదావరి కిట్ట య్య) ఈ సినిమా నిర్మించారు. హైదరాబాద్లో నిర్వహించిన ఈ మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కి 'ప్రే యసి రావే' టీమ్ హీరో శ్రీకాంత్, నటులు పృథ్వీ, శివాజీ రాజా, సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖ అతి థులుగా హాజరై, 'పిఠాపురంలో అలా మొదలైంది' హిట్టవ్వాలని ఆకాంక్షించారు. మహేశ్ చంద్ర మాట్లాడు తూ... ప్రేయసి రావే చిత్రం నాకు జీవితం ఇచ్చింది. 'ప్రేయసి రావే 2' కథ కూడా సిద్ధం చేశాను. 'పిఠా పురంలో అలా మొదలైంది' క్లైమాక్స్ కి అందరూ భావోద్వేగానికి గురవుతారు అని చెప్పారు. ఈ మూవీ పెద్ద హిట్టవుతుందని నమ్ముతున్నాను అన్నారు. దుండిగళ్ళ బాలకృష్ణ. మహేశ్చంద్రగారి టేకింగ్ చూసి, ఈ మూవీ నిర్మాణంలోకి వచ్చాను అని మురళీ కృష్ణ పేర్కొన్నారు. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రమిది అన్నారు.

# విద్యా శాఖకు పెంపు ఉన్నా... మరింత బడ్జెట్ అవసరం : ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి ఉదావత్ లచ్చిరాం



నల్గొండ: మార్చి 23 (నగర నిజం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026–2027 సంవత్సరానికి ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో మొత్తం 3,24,234 కోట్లలో విద్యాశాఖకు 26,674 కోట్లు కేటాయించడం హర్షించదగ్గ విషయమని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి ఉదావత్ లచ్చిరాం తెలిపారు. గత బడ్జెట్‌తో పోలిస్తే కొంత పెరుగుదల కనిపించడం సానుకూలమని పేర్కొన్నారు.అయితే ఈ బడ్జెట్లో అన్ని శాఖల కంటే విద్యాశాఖకు ఎక్కువ కేటాయింపులు చేసినప్పటికీ పాఠశాలలు, కళాశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు సరిపోవని, మరింత బడ్జెట్ కేటాయిస్తే విద్యా రంగం మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు.అలాగే ఎస్సీ కాలనీల అభివృద్ధికి నిధులు కేటాయించడం సంతోషకరమని, గిరిజన తండాల అభివృద్ధి, విద్యా సౌకర్యాల కోసం షెడ్యూల్ తెగలకు కేటాయించిన 7,937 కోట్లు తగినంత కాదని, ఇది గతంతో పోలిస్తే తక్కువగా ఉందని అన్నారు.పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్, అల్పాహారం,ఏఐ ఆధారిత బోధన వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలంటే విద్యాశాఖకు మరింత నిధులు అవసరమని సూచించారు.

# కోమటిరెడ్డి ప్రతీప్ ప్రాథమిక ఉన్నత పాఠశాలని సందర్శించిన : ఉదావత్ లచ్చిరాం



నల్గొండ: మార్చి 23(నగర నిజం)ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కోశాధికారి ఉదావత్ లచ్చిరాం.సోమవారం వ్యక్తిగత పనిమీద నల్గొండకు విచ్చేసి, ప్రకాశం బజార్‌లో ఉన్న కోమటిరెడ్డి ప్రతీప్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల బొట్టుగూడ ను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, స్మార్ట్ తరగతి గదులు, భద్రతా ఏర్పాట్లు మరియు పాఠశాల వాతావరణాన్ని పరిశీలించి ఆయన అభినందించారు. బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయడం అభినందనీయమని తెలిపారు.అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వారి ఫౌండేషన్ ద్వారా పాఠశాలలను అభివృద్ధి చేయడం విశేషమని పేర్కొంటూ, మంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలను ఇదే విధంగా అభివృద్ధి చేసేలా ప్రభుత్వం మరింత చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# పాఠశాలల్లో వెదురు బొమ్మలతో బోధనకు వినతి



హైదరాబాద్, 23 మార్చి (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర పాఠశాలల్లో వెదురు బొమ్మల ద్వారా పాఠ్యాంశాలు బోధించే వినూత్న విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ తెలంగాణ మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జొర్రిగల శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయ కళలు, హస్తకళలకు నిలయమని, ముఖ్యంగా వెదురు ఆధారిత కళలు గ్రామీణ కుటుంబాలకు జీవనాధారమని తెలిపారు. మేదరి వృత్తికి చెందిన కుటుంబాలు వెదురుతో బుట్టలు, గృహోపకరణాలు, అలంకరణ వస్తువులు, బొమ్మలు తయారు చేస్తూ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నప్పటికీ ఆధునిక కాలంలో ఈ కళలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుత విద్యా విధానంలో పిల్లలకు సృజనాత్మక, ప్రయోగాత్మక బోధన అవసరమని పేర్కొంటూ పుస్తకాలతో పాటు బొమ్మలు, నమూనాలు, దృశ్య సాధనాల ద్వారా బోధిస్తే విద్యార్థులు త్వరగా అర్థం చేసుకుంటారని వివరించారు. వెదురు బొమ్మల సహాయంతో అక్షరాలు, సంఖ్యలు, జంతువులు, పక్షులు, ప్రకృతి, గణితం, పర్యావరణం వంటి అంశాలను బోధించే విధానం ప్రవేశపెడితే విద్యార్థులకు మరింత ప్రయోజనం ఉంటుందని సూచించారు.ఈ విధానం అమలు చేస్తే విద్యార్థుల్లో ఆసక్తి పెరగడం తో పాటు సంప్రదాయ వెదురు కళలకు ప్రోత్సాహం లభిస్తుందని, గ్రామీణ కళాకారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పర్యావరణ అవగాహన పెంపొందుతుందని తెలిపారు.కాబట్టి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు విద్యాశాఖ, ఎస్సీఈఆర్టీ ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో విద్యా రంగంలో జరుగుతున్న సంస్కరణలకు ఇది ప్రత్యేక గుర్తింపును తీసుకురాగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి కుమార్ మహేంద్ర, బొల్లం చంద్రమౌళి, రాజ, కోన ఉప్పలయ్య, చిత్తరంజన్, ప్యారసాని మురళి కృష్ణ, ప్యారసాని శ్రీనివాస్ తదితరులు మద్దతు తెలిపారు.

# ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో అవగాహన కార్యక్రమాలు





సూరారం కాలనీ, 23 మార్చి (నగర నిజం) : ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ హై స్కూల్ సూరారం కాలనీలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు కోల రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ వర్షపు నీరు మన జీవనాధారం అని, దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఎక్కడ చూసినా కాంక్రీట్ అడవులుగా మారిపోవడంతో వర్షపు నీరు భూమిలోకి జొరబడే పరిస్థితులు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షపు నీటిని ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి పంపినప్పుడే భవిష్యత్తులో నీటి సమస్యలు తగ్గుతాయని సూచించారు. లేనిపక్షంలో భూగర్భ జలాలు పూర్తిగా క్షీణించి, నీటి కొరత తీవ్రంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఒక కిలో బియ్యం పండించడానికి సుమారు 250 లీటర్ల నీరు అవసరమవుతుందని తెలియజేస్తూ, నీటిని పొదుపుగా వినియోగించడం అత్యవసరమని అన్నారు. ఇళ్లలో జరిగే కార్యక్రమాల్లో చిన్న గ్లాసులను ఉపయోగించడం, బట్టలు ఉతికిన నీటిని ఇతర అవసరాలకు వినియోగించడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుణ్యవతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి భోజనం అనంతరం ఒక గ్లాస్ నీటిని తీసుకొని మొక్కల వద్ద చేతులు కడుక్కోవడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించవచ్చని తెలిపారు. నీటి సంరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లికార్జున్, నాగరాజు, మహేష్ బాబు, ఝాన్సీ పాల్గొన్నారు.

# గ్లో బై కీర్తిలాల్స్‌కు "ఎమర్జింగ్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్" అవార్డు



హైదరాబాద్, 23 మార్చి (నగర నిజం) : హౌస్ ఆఫ్ కీర్తిలాల్స్‌కు చెందిన ఆధునిక సహజ వజ్రాల ఆభరణాల శ్రేణి గ్లో బై కీర్తిలాల్స్, రిటైల్ జ్యువెల్లర్ సర్కిల్ ఆఫ్ ఎక్సలెన్స్ సౌత్ 2026లో "ఎమర్జింగ్ బ్రాండ్ ఆఫ్ ది ఇయర్" అవార్డును అందుకుంది. బెంగళూరులో నిర్వహించిన రిటైల్ జ్యువెల్లర్ ఇండియా ఫోరమ్ సందర్భంగా ఆభరణాల రంగంలో ఆవిష్కరణలు, నాణ్యతకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేశారు.ఈ అవార్డును కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్, ఎవిపి రఘునాథ్ స్వీకరించగా, జెమాలజికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అమెరికాకు చెందిన అమిత్ ప్రతిహరి, రిటైల్ జ్యువెల్లర్ ఇండియాకు చెందిన సమిత్ భట్ట అందజేశారు. ఈ సందర్భంగా సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ గ్లో బై కీర్తిలాల్స్ అద్భుతమైన వృద్ధి, సృజనాత్మక డిజైన్ ఆవిష్కరణలు, ఆధునిక వినియోగదారుల ఆకాంక్షలకు అనుసంధానంతో గుర్తింపు పొందిందన్నారు.ప్రారంభం నుంచే గ్లో బై కీర్తిలాల్స్ తేలికపాటి రోజువారీ సహజ వజ్రాల ఆభరణాల విభాగంలో ప్రత్యేక గుర్తింపును సాధించిందన్నారు. ఆధునిక సౌందర్యం, నైపుణ్య హస్తకళల మేళవింపు దీని ప్రత్యేకతగా నిలిచిందని తెలిపారు. ప్రాప్యత, బహుముఖత, డిజైన్ ఆధారిత కలెక్షన్లపై దృష్టి సారించడం ద్వారా యువ వినియోగదారులతో దీర్ఘకాలిక అనుబంధాన్ని ఏర్పరుచుకుందని పేర్కొన్నారు.స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తూ గ్లో బై కీర్తిలాల్స్ దక్షిణ భారతదేశంలోని ప్రధాన నగరాల్లో తొమ్మిది దుకాణాలను నిర్వహిస్తోంది. రిటైల్ విస్తరణలో భాగంగా మదురై, చెన్నై అడయార్ ప్రాంతాల్లో కొత్త దుకాణాల ప్రారంభానికి సిద్ధమవుతూ ఆధునిక వజ్రాల ఆభరణాలను వినియోగదారులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.ఈ అవార్డు గ్లో బై కీర్తిలాల్స్ వృద్ధి ప్రయాణంలో కీలక మైలురాయిగా నిలిచింది. ఆవిష్కరణ, వినియోగదారుల అనుభవాలకు ప్రాధాన్యత, అందుబాటులో ఉన్న లగ్జరీపై దృష్టి సారిస్తూ కొత్త తరానికి రోజువారీ అందాన్ని పునర్నిర్వచించడంపై సంస్థ కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు.

# అభయ హస్తం హామీలపై శాసన మండలిలో నవీన్ రెడ్డి ప్రశ్నలు



హైదరాబాద్, 23 మార్చి (నగర నిజం) : స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేశారని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి శాసన మండలిలో ఆరోపించారు. అభయ హస్తం మేనిఫెస్టో పేరుతో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాట్లాడిన నవీన్ రెడ్డి, 2023 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనాలు, పెన్షన్లపై చేసిన వాగ్దానాలను గుర్తుచేశారు. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లకు నెలకు 1500 గౌరవ వేతనం, సర్పంచులకు, ఎంపీటీసీలకు 6500 నుండి, జడ్పీటీసీలకు, ఎంపీపీ లకు 13000 నుండి గౌరవ వేతనం పెంచుతామని ప్రకటించినప్పటికీ అమలు కాలేదని తెలిపారు.మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. వార్డు మెంబర్లకు గౌరవ వేతనం ఎప్పటిలోగా అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలని ప్రశ్నించారు.గ్రామ పంచాయతీ కరోబార్లను జూనియర్ సెక్రటరీలుగా గుర్తించి గౌరవ వేతనం ఇవ్వాలని, పంచాయతీ సిబ్బందికి నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని సూచించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు ఎప్పటిలోగా నిర్వహిస్తారో వెల్లడించాలని కోరారు.మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను తప్పకుండా నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందని పేర్కొంటూ, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల తరఫున సంబంధిత మంత్రిని శాసన మండలిలో సమాధానం ఇవ్వాలని నవీన్ రెడ్డి కోరారు.

# గ్యారంటీలు అడిగితే అరెస్టులా? అసెంబ్లీ ముందు ఉద్రిక్తత



హైదరాబాద్, 23 మార్చి (నగర నిజం) : అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అరెస్టు ఘటన నగరంలో ఉద్రిక్తతకు దారితీసింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావు పిలుపుతో నిర్వహించిన "చలో అసెంబ్లీ" కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించేందుకు వచ్చిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని పోలీసులు అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా పోలీసులు విచక్షణ కోల్పోయి ఆయనను లాగుతూ బలవంతంగా పోలీస్ వాహనంలోకి ఎక్కించిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును అణచివేయడం అన్యాయమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ప్రకటించిన గ్యారంటీలు అమలు కాలేదని ఆయన ఆరోపించారు. మహిళలకు నెలకు ?2500 ఆర్థిక సహాయం, పెన్షన్ల పెంపు, తులం బంగారం, విద్యార్థినిలకు స్కూటీలు, రైతులకు హామీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉద్యోగాల భర్తీ, రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ల వంటి అంశాల్లో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వం కమిషన్, కరప్షన్ ఆధారిత విధానాలతో నడుస్తోందని మండిపడ్డారు."గ్యారంటీలు అమలు చేయమంటే అరెస్టులా? ప్రశ్నిస్తే నిర్బంధాలా?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ ఘటనలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి నారాయణగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టైన వారిలో సౌడ రమేష్, జనగాం మహేష్, కేశబోయిన శ్రీధర్, మాధవి, బల్వీర్, నర్సింగ్ గౌడ్, నందు భాయ్ ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం నైతిక హక్కు కోల్పోయిందని, ముఖ్యమంత్రి వెంటనే పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అరెస్టులతో బీజేపీ పోరాటాన్ని ఆపలేరని, ప్రజల కోసం ఉద్యమం మరింత ఉధృతం అవుతుందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హెచ్చరించారు.

# అబ్దుల్లాపూర్ మెట్‌లో రైతు వేదిక వద్ద ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం



అబ్దుల్లాపూర్ మెట్, 23,మార్చి (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 22 మార్చి 2026 ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్ పామ్ కర్మాగారం ప్రారంభం, రైతులతో ముఖాముఖి, యాసంగి 2025-26 రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు వీక్షించేలా సాయంత్రం 3 గంటల నుండి అబ్దుల్లాపూర్ రైతు వేదిక వద్ద ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన పొందారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, రైతులు హాజరయ్యారు. రైతులకు అందుతున్న భరోసా నిధులు, పంటల ప్రోత్సాహక చర్యలు గురించి అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఉషా (డిఏఓ రంగారెడ్డి), చి రమాదేవి (సహాయ వ్యవసాయ అధికారి), ఐ పల్లవి (వ్యవసాయ అధికారి అబ్దుల్లాపూర్ మెట్), ఎన్ రఘుపతి (వ్యవసాయ విస్తరణ అధికారి) పాల్గొన్నారు. అలాగే అబ్దుల్లాపూర్ సర్పంచ్ ఎం విజయ, పిగిలిపూర్ సర్పంచ్ కె ప్రభాకర్ రెడ్డి, చిన్నరావిరాల సర్పంచ్ పి బాలికిషన్, అబ్దుల్లాపూర్ ఉప సర్పంచ్ స్వప్నతో పాటు ఇతర ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# రాజకీయాలను పక్కన పెట్టండి.... హనుమాన్ శోభాయాత్రకు హారతి పట్టండి - బాబు రమేష్







**హనుమాన్ శోభాయాత్రకు వెల్లువలా తరలి రావాలని మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ పిలుపు**

**నిద్రపోతున్న హిందువులను జాగృతం చేస్తున్న బాబు రమేష్**

**శంషాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల ఆలయాలకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బాబు రమేష్**

రాజేంద్రనగర్, మార్చి 23(నగరనిజం ప్రతినిధి):త్వరలో జరగనున్న శ్రీరామ నవమి వేడుకల నేపథ్యంలో ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాద్ శివారులోని శంషాబాద్ లో తలపెట్టిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర ను దిగ్విజయవంతం చేయడానికి మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ నడుం బిగించారు.నిద్రపోతున్న హిందూ సమాజాన్ని జాగృతం చేస్తూనే హిందూ సమాజాన్ని హనుమాన్ శోభాయాత్రలో భాగస్వాములను చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ మేరకు శంషాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల్లోని చారిత్రక ఆలయాలను చుట్టేస్తున్న బాబు రమేష్..... హనుమాన్ శోభాయాత్రకు వెల్లువలా తరలిరావాలని పిలుపునిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజమంతా జై భజరంగబలి అంటూ హనుమాన్ శోభాయాత్రకు హారతి పట్టాలని బాబు రమేష్ విజ్ఞప్తి చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మా శేరావాలి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రీరామనవమికి ముందు హనుమాన్ శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుక ప్రతి ఒక్క హిందువును జాగృతం చేస్తుంది. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా శంషాబాద్ జెండా చౌరస్తా నుండి.... సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు పురవీధులన్నీ కాషాయం జెండాలతో రెపరెపలాడుతుంటాయి. రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకలో పాల్గొని ప్రతి ఒక్కరూ జైశ్రీరామ్.... రామ్ లక్ష్మణ్ జానకీ జై బోలో హనుమాన్ కీ అనే నినాదాలతో దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తారు. ఈ సందర్భంగా హిందూ సమాజం నిర్వహించే జై హనుమాన్ నినాదాలతో శంషాబాద్ మారుమోగుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ 2వ తేదీన శంషాబాద్ లో శ్రీ హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ నిర్ణయించారు. హనుమాన్ శోభాయాత్రను దిగ్విజయవంతం చేయడానికి ఆయన నడుం బిగించారు. ఇందుకోసం నిద్రపోతున్న ప్రతి ఒక్క హిందువు గడపను తడుతున్న బాబు రమేష్.... హనుమాన్ శోభాయాత్రకు వెల్లువలా తరలిరావాలని పిలుపునిస్తున్నారు. ఇందులో భాగంగా బాబు రమేష్ ఆధ్వర్యంలోని మా శేరావాలి సేవా సమితి బృందం.... శంషాబాద్ లోని రుద్ర కాలనీ మైసమ్మ దేవాలయం, మల్లన్న గడ్డలోని మల్లికార్జున స్వామి దేవాలయం, మామిడిపల్లి రోడ్డు లోని శ్రీ ధర్మగిరి సాయిబాబా క్షేత్రం, మామిడిపల్లిలోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, మామిడిపల్లి హనుమాన్ దేవాలయాలను సందర్శించింది. ఏప్రిల్ 2వ తేదీన శంషాబాద్ లో నిర్వహించ తలపెట్టిన హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని ఆయా ఆలయాల వేద పండితులకు, అర్చకులకు బాబు రమేష్ సారథ్యంలోని మా శేరావాలి సేవాసమితి బృందం విజ్ఞప్తి చేసింది. నుదుటన సింధూర తిలకం దిద్దుకుని ప్రతి ఒక్క హిందూ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొని హారతి పట్టాలని బాబు రమేష్ విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయడానికి బాబు రమేష్ ఇప్పటికే శంషాబాద్ వాసులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

**హనుమాన్ శోభాయాత్రకు పోలీసుల గట్టి భద్రతా చర్యలు**

హైదరాబాద్ శివారులోని శంషాబాద్ లో తలపెట్టిన హనుమాన్ శోభాయాత్ర నేపథ్యంలో ఏప్రిల్ 2వ తేదీన గట్టి భద్రతా చర్యలు చేపట్టడానికి పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. శంషాబాద్ లోని జండా చౌరస్తా వద్ద నుండి ప్రారంభం కానున్న హనుమాన్ శోభా యాత్ర ఓల్డ్ పోలీస్ స్టేషన్, సిద్ధప్ప రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో దారి పొడవునా గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని ఇప్పటికే శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐ సంజీవ ఆధ్వర్యంలో శోభాయాత్ర కొనసాగే దారి పొడవునా గట్టి భద్రతా చర్యలు చేపట్టడానికి ఆర్.జి.ఐ.ఏ పోలీసులు సిద్ధమవుతున్నారు.



# ఇంద్రారెడ్డి కాలనీలో నేడు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన



**శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణం**

**విగ్రహ ప్రతిష్టాపనకు భక్తులు భారీగా తరలిరావాలని బండి గోపాల్ యాదవ్ పిలుపు**

రాజేంద్రనగర్, మార్చి 23(నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని రాల్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నాడు స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ నిర్మాణం పనులు పూర్తి కావడంతో మంగళవారం నాడు శ్రీ అభయాంజనేయ స్వామి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ప్రకటించారు. విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా మంగళవారం ఉదయం మొదట నవగ్రహాల పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఆలయం ఎదురుగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు బండి గోపాల్ యాదవ్ వెల్లడించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాల్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ తో పాటు శంషాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని బండి గోపాల్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నేపథ్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.


**వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

ఇంద్రారెడ్డి కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం లో మంగళవారం నాడు తలపెట్టిన స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని బండి గోపాల్ యాదవ్ ప్రకటించారు.



# 25న శంషాబాద్ వద్ద ఉచిత మజ్జిగ కేంద్రం ప్రారంభం - కందకట్ల సిద్ధురెడ్డి





**తృప్తిగా తాగండి.... వెలకట్టలేని ఆశీస్సులు ఇవ్వండి అంటూ వేసవికాలంలో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని కొనసాగిస్తున్న సిద్దు రెడ్డి**

రాజేంద్రనగర్, మార్చి 23(నగరనిజం ప్రతినిధి):వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పెట్టుకొని శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్ధురెడ్డి ప్రకటించారు. రండి తృప్తిగా తాగండి.... వెలకట్టలేని మీ ఆశీస్సులు మాకు ఇవ్వండి అనే నినాదంతో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సిద్దు రెడ్డి వెల్లడించారు. ప్రతి ఏటా వేసవికాలం లో ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్ధురెడ్డి శంషాబాద్ ఆర్టీసీ చౌరస్తా వద్ద ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గడిచిన కొన్నేళ్లుగా మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న సిద్దు రెడ్డి..... ప్రజల ఆశీస్సులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏడు మాదిరిగానే ఈ ఏడాది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారు సిద్దు రెడ్డి. మార్చి 25వ తేదీన ప్రారంభం కానున్న ఉచిత మజ్జిగ కేంద్రం.... వేసవికాలం ముగిసే (మే నెల) వరకు ఉచిత మజ్జిగ కేంద్రం కొనసాగుతుందని సిద్దు రెడ్డి ప్రకటించారు. శంషాబాద్ ప్రజలంతా మజ్జిగ కేంద్రాన్ని సందర్శించి తమ దాహార్తిని తీర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.